పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు




## పేట పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులను

# బెంబేలెత్తిస్తున్న వడ్డీ వ్యాపారాలు...









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 03**

పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులు వడ్డీ వ్యాపారుల ఆగడాలకు బలవుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, వడ్డీలు కట్టలేక తమ ఉద్యోగాలను సైతం వదిలేసి వెళ్ళిపోతున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. బ్యాంక్ పాస్ పుస్తకాలు, ఏటీఎం కార్డులు వడ్డీ వ్యాపారుల చేతిలో ఈ వడ్డీ వ్యాపారుల దౌర్జన్యం ఏ స్థాయిలో ఉందంటే, కార్మికుల బ్యాంక్ పాస్ పుస్తకాలను, ఏటీఎం కార్డులను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారట. దీంతో కార్మికులు తమ జీతాలను నేరుగా అందుకునే అవకాశం లేకుండా పోతోంది. ఇది వారి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించివేసి, వడ్డీ వ్యాపారులపై పూర్తిగా ఆధారపడేలా చేస్తోంది.

**గతంలోనూ ఇలాంటి పరిస్థితులే...**

విముక్తి కలిగించిన నామ కనకారావు గతంలో కూడా చిలకలూరిపేట పురపాలక సంఘంలో ఇదే మాదిరిగా వడ్డీ వ్యాపారుల బెడద ఉండేది. అప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు చొరవ తీసుకుని పారిశుధ్య కార్మికులకు ఈ వడ్డీ వ్యాపారుల బారి నుండి విముక్తి కలిగించారు.

**వడ్డీ వ్యాపారుల అకృత్యాలకు కొన్ని ఉదాహరణలు**

అధిక వడ్డీలు: ఒక కార్మికుడు రూ. 10,000 వడ్డీకి తీసుకుంటే, వడ్డీ వ్యాపారులు అమానుషమైన వడ్డీ రేట్లను వసూలు చేస్తున్నారు.

మరణానంతరం బెదిరింపులు: ఒక కార్మికుడు ప్రమాదకరంగానో, ఆరోగ్య కారణాలతోనో చనిపోతే, ఆ కుటుంబం తీసుకున్న అప్పు వేల రూపాయల్లో ఉన్నప్పటికీ, వారి మరణం తర్వాత రెండు నెలలకే లక్షల్లో అప్పుగా తీసుకున్నారని బెదిరిస్తున్నారట.

**ఇళ్ళు లాక్కోవడం:** వడ్డీ కట్టలేని వారి ఇళ్ళను సైతం లాక్కొని బయటికి పంపించిన దాఖలాలు చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నాయని తెలుస్తోంది.

**ప్రస్తుత అధికారులకు పారిశుధ్య కార్మికుల విజ్ఞప్తి**

ప్రస్తుతం అధికారంలో ఉన్న అధికారులు తమకు ఈ వడ్డీ వ్యాపారుల బారి నుండి విముక్తి కలిగించాలని పారిశుధ్య కార్మికులు వేడుకుంటున్నారు. వారి దీనస్థితిని అర్థం చేసుకుని, గతంలో నామ కనకారావు లాగే చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే పారిశుధ్య కార్మికుల జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

**వడ్డీ వ్యాపారుల పై కాల మని కేసులు..!**

**గతంలో ఇదే మాదిరిగా వడ్డీ వ్యాపారులు**

పారిశుద్ధ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న క్రమంలో ఆనాటి మున్సిపల్ అధికారులు ,పోలీసులు పారిశుధ్య కార్మికుల అధిక వడ్డీలు వసూలు చేసేవారి ఆగడాల పట్ల కఠినంగా వ్యవహరించి కాలమని కేసులు సైతం నమోదు చేసి వారి ఆగడాలను అరికట్టేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం తో కనుమరుగైన వడ్డీ వ్యాపారులు, రూపం మార్చుకొని అధికారుల కళ్లుగప్పి యధేచ్చగా వడ్డీ వ్యాపారులు విజృంభణ చేస్తున్నారు,వీరి వడ్డీ వ్యాపారానికి లైసెన్సులు ఉండవు,అనుమతులు అంతకన్నా ఉండవు. సమాజంలో మాత్రం వీరు పెద్ద మనుషులుగా చలామణి అవుతారు వారే సచ్చిసిలూరుగా ఇతరులపై బురద జల్లుతూ ఉంటారు .వీరి అవసరానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో వ్యవహారాలు నేర్పుతారు,కావున అధికారులు ఇటువంటి వారి పై గతంలో పెట్టిన కాలమని కేసులు అంతకన్నా నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టి పారిశుద్ధ కార్మికుల జీవితాలను కాపాడాలని పారిశుద్ధ కార్మికుల కుటుంబాలు వేడుకుంటున్నాయి.

## ప్రభుత్వం స్కూల్ బస్సులను

# ఎందుకు నడపదు..?




**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జులై, 3**

విద్యా రంగంలో గణనీయమైన సంస్కరణలను చేపట్టిన రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందినప్పటికీ, ప్రభుత్వ విద్యా సంస్థలు విద్యార్థులకు అందించే సౌకర్యాల విషయంలో ఇంకా వెనుకబడి ఉన్నాది. ఈ వ్యవస్థలోని ఒక అసమానత స్పష్టంగా కనబడుతుంది. ప్రైవేటు స్కూల్స్ మరియు కళాశాలలు విద్యార్థుల కోసం స్కూల్ బస్సులను నడుపుతుండగా, ప్రభుత్వ స్కూల్స్ మరియు కళాశాలలు ఈ సౌకర్యాన్ని అందించడంలో విఫలమవుతున్నాయి. ఈ అంతరం ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యం మరియు ప్రాధాన్యతలలోని వైరుధ్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

**ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్స్ మరియు కళాశాలల సంఖ్య**

2018-19 గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 62,063 స్కూల్స్ ఉన్నాయి, వీటిలో సుమారు 73% (అంటే 45,306) ప్రభుత్వ లేదా ప్రభుత్వ-సహాయక స్కూల్స్, మిగిలిన 27% (సుమారు 16,757) ప్రైవేటు స్కూల్స్. కళాశాలల విషయానికొస్తే, 2021-22 డేటా ప్రకారం, రాష్ట్రంలో 169 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు 55 ప్రైవేట్ సహాయక డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. అయితే ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉంది. దాదాపు 1,500-2,000 వరకు ఉంటుందని అంచనా. విద్యార్థుల సంఖ్య విషయంలో, 2024-25లో ప్రభుత్వ స్కూల్స్‌లో 36 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. అయితే ప్రైవేటు స్కూల్స్‌లో 52% కంటే ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు, అంటే సుమారు 40 లక్షల మంది. కళాశాలలలో, 2021లో ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలలలో 11.36 లక్షల మంది విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలలలో 1.81 లక్షల మంది చేరారు.

**ప్రైవేటు సంస్థల ఆధిపత్యం**

ప్రైవేటు స్కూల్స్ మరియు కళాశాలలు విద్యార్థులకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాలను అందించడంలో ముందున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రైవేటు స్కూల్స్, ముఖ్యంగా పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఉన్నవి, స్కూల్ బస్సులను నడుపుతాయి. ప్రధాన నగరాలు మరియు జిల్లా కేంద్రాలలోని ప్రైవేటు స్కూల్స్‌లో 60-70% స్కూల్ బస్సులను నిర్వహిస్తున్నాయని అంచనా. ఒక్కో స్కూల్‌లో సగటున 2-5 బస్సులు ఉంటాయి, అంటే సుమారు 25,000-35,000 స్కూల్ బస్సులు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్నాయని అంచనా వేయవచ్చు. ప్రైవేటు కళాశాలలు కూడా ముఖ్యంగా ఇంజనీరింగ్ మరియు ప్రొఫెషనల్ కళాశాలలు, విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాలను అందిస్తాయి, ఇవి రోజువారీ 50-100 కిలోమీటర్ల దూరం నుంచి విద్యార్థులను రవాణా చేస్తాయి. మరోవైపు, ప్రభుత్వ స్కూల్స్ మరియు కళాశాలలలో స్కూల్ బస్సు సౌకర్యం దాదాపు శూన్యం. రాష్ట్రంలోని 45,000 ప్రభుత్వ స్కూల్స్‌లో ఒక్కటి కూడా బస్సు సౌకర్యాన్ని అందించడం లేదని చెప్పవచ్చు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో కూడా ఈ సౌకర్యం లేదు, ఫలితంగా విద్యార్థులు ప్రైవేటు రవాణా లేదా రాష్ట్ర రవాణా సంస్థ బస్సులపై ఆధారపడాల్సి వస్తోంది.

**ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిర్లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో స్కూల్ బస్సు సౌకర్యం లేకపోవడం విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, విద్యా అవకాశాలను పొందడంలో అడ్డంకిగా మారింది. 2024 నివేదిక ప్రకారం, 2022లో 70.8% ఉన్న ప్రభుత్వ స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ 2024 నాటికి 61.8%కి పడిపోయింది, ఇది విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్‌వైపు మళ్లడాన్ని సూచిస్తుంది. ఈ ధోరణికి ఒక ప్రధాన కారణం:ప్రభుత్వ స్కూల్స్‌లో రవాణా సౌకర్యం లేకపోవడం, ఇది గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు స్కూల్‌కు చేరుకోవడం కష్టతరం చేస్తుంది. ఉదాహరణకు రాయలసీమ ప్రాంతంలోని ఒక గ్రామీణ స్కూల్‌కు చేరుకోవడానికి విద్యార్థులు 5-10 కిలోమీటర్ల దూరం నడవాల్సి ఉంటుంది లేదా ఖరీదైన ప్రైవేటు రవాణాపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది ఆడపిల్లల డ్రాపౌట్ రేటును పెంచుతోంది, ఎందుకంటే తల్లిదండ్రులు భద్రతా ఆందోళనలతో వారిని స్కూల్‌కు పంపడానికి ఇష్టపడరు. ప్రభుత్వం ద్వారా ఉచిత బస్సు పాస్‌లను అందిస్తున్నప్పటికీ, ఈ బస్సుల షెడ్యూల్స్ స్కూల్ టైమింగ్స్‌తో సరిపోలడం లేదు, మరియు గ్రామీణ ప్రాంతాల్లో బస్సు రవాణా పరిమితంగా ఉంటుంది.

**ప్రజలను చైతన్యం చేయడం**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలో స్కూల్ బస్సు సౌకర్యం లేకపోవడం కేవలం ఆర్థిక సమస్య కాదు. ఇది ప్రభుత్వ ప్రాధాన్యతలలోని వైఫల్యాన్ని సూచిస్తుంది. ప్రైవేటు సంస్థలు తమ స్వంత ఆర్థిక వనరులతో ఈ సౌకర్యాన్ని అందిస్తుండగా, రాష్ట్రం యొక్క భారీ రాజ్యాంగ వ్యవస్థ ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతోంది. ఇది ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది, ఫలితంగా విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్‌ను ఎంచుకుంటున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కొన్ని జిల్లాలలో స్కూల్ బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టి, దాని ప్రభావాన్ని అధ్యయనం చేయాలి. స్కూల్ టైమింగ్స్‌కు అనుగుణంగా ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రవేశపెట్టాలి. ప్రైవేటు సంస్థలతో ఒప్పందాల ద్వారా స్కూల్ బస్సు సౌకర్యాలను అందించే అవకాశాన్ని పరిశీలించాలి. విద్యా బడ్జెట్‌లో రవాణా సౌకర్యాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విద్యా సంస్థలు విద్యార్థులకు సమాన అవకాశాలను అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలంటే, రవాణా సౌకర్యం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడం అత్యవసరం. ప్రైవేటు సంస్థలు ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తుండగా, ప్రభుత్వం ఈ విషయంలో వెనుకబడి ఉండటం దురదృష్టకరం. ప్రజలు ఈ అసమానతను ప్రశ్నించాలి మరియు ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా వ్యవహరించమని డిమాండ్ చేయాలి. విద్య అనేది హక్కు, మరియు ఆ హక్కును సమర్థవంతంగా అందించడం ప్రభుత్వ బాధ్యత. స్కూల్ బస్సు సౌకర్యం లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తు కు ఆటంకంగా మారింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వేగేశన





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 3:**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని 14,13 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించిన ఏడాదిలోపే 9లక్షల 30 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చిందని ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలలో రూ.15 వేలు జమ చేయటం ఇప్పటికే జరిగిందని ఆగష్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణం అద్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,14వ వార్డు నర్రా వీరాంజనేయులు,13వ వార్డు ప్రెసిడెంట్ బోయిన సాంబయ్య, మందపాటి ఆంధ్రియ,క్లస్టర్ , యూనిట్ ,బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కీటక జనిత వ్యాధుల అంతం మన ధ్యేయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 2:**

కిటక జనిత వ్యాధులను అంతం చేయటమే మన ద్యేయమని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పిలుపునిచ్చారు. డెంగ్యూ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ జి ఓ హోమ్ నుండి భారీ ర్యాలీ ని డాక్టర్ విజయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి బొండాలు, పాత కూలర్ లు, రోళ్లు, గుంతలలో నీరు నిలవలు లేకుండా చూసుకోవాలని, ఈ నీటిలోనే దోమల లార్వాల్ పెరుగుతాయని ఈ విషయాలు ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాంటి నీటినిలవలు గుర్తించి అబేట్ ద్రావణం చల్లాలనిక్షేత్ర స్థాయి సిబ్బందిని కోరారు,ఫ్రైడే డ్రై డే సమర్ధవంతం గా నిర్వహించాలని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమం లో జిల్లా మలేరియాకార్యాలయ సిబ్బంది ఖదీర్, షకీల్, రాంబాబు, జిలాని, సత్యంరాజు కూరపాటి, మరియు బాపట్ల జిల్లా సబ్ యూనిట్అధికారులు,బాపట్ల జిల్లాపీహెచ్ సి ల ల్యాబ్ టెక్నీషియన్ లు, పట్టణ ఎ ఎన్ ఎం లు,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 3**

ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు. అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరు లో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల ఈఇ లు, డి ఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో రైతులకు రెట్టింపు ఆదాయం...

**జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 3**

వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకుని రైతులు రెట్టింపు ఆదాయం పొందవచ్చని గురువారం ఉదయం నరసరావు పేట, రొంపిచర్ల మండలాల్లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఉద్యాన పంటపొలాల పరిశీలనచేసి పేర్కొన్నారు. కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం అందించే పంటలను రైతులు సాగు చేయాలన్నారు. సబ్సిడీలో అందించే సూక్ష్మ సేద్యం పరికరాల ద్వారా ఎరువుల వినియోగం, నీటి వినియోగం పొలంలో ప్రతి అంగుళం న్యాయంగా జరుగుతుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో పదివేల ఎకరాల సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామంలో లింగయ్య చౌదరి రైతు జామతోటలో డ్రిప్పు సేద్యం పరికరాల పని తీరును పరిశీలించారు. భూగర్భ జల శాఖ వారు అమర్చే ఫ్లో మీటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పొలంలో ఎన్ని లీటర్ల నీటి వినియోగం జరుగుతోందో తెలుసుకునే అవకాశం ఉందని రైతు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో దేశంలో ఏపీనే టాప్ : ప్రత్తిపాటి

**టీడీపీ శ్రేణులు, పార్టీ... ప్రభుత్వం తమకు మేలుచేయడం లేదనే అపోహ వీడాలి : ప్రత్తిపాటి.**

**పార్టీ అధికారంలో ఉండి, ప్రజలకు సేవచేయడాన్ని మించిన గుర్తింపు ఉండదని గ్రహించండి :ప్రత్తిపాటి**

**15 ఏళ్లు అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుంది : ప్రత్తిపాటి**

**సొంత కార్యకర్తల్ని కారుతో తొక్కించినవారు జనానికి మేలుచేస్తారంటే నమ్ముతారా : ప్రత్తిపాటి.**

**చంద్రబాబు పనితీరు..పథకాల జోరు జీర్ణించుకోలేకనే దుష్ప్రచారం చేస్తున్నారు : ప్రత్తిపాటి**

**దోచుకోవడం తప్ప గతపాలకులు రాష్ట్రానికి, నియోజకవర్గానికి చేసిందేమీ లేదు : ప్రత్తిపాటి**













**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 03:**

నియోజకవర్గంలోని వాగుల్ని ఆధునికీకరించి, వ్యవసాయానికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్ని బాగుచేయాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి విన్నవించానని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వాగుల్లోని కంపచెట్లు, పూడికతీతకు రూ.2.50కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**సుపరిపాలనలో తొలి అడుగు :** ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. స్థానిక పశువైద్యశాలలో నట్టల నివారణ మందు.. పశు గ్రాస విత్తనాల పంపిణీ ప్రారంభించిన అనంతరం, స్వయంగా ఎక్సకవేటర్ నడిపి ఓగేరు వాగు ఆధునికీకరణ పనుల్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని.. గత పాలకులుచేసిన విధ్వంసాన్ని మర్చిపోతే ఎలాగన్న ప్రత్తిపాటి... ప్రజలు నేడు ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తూ, హాయిగా ఉండటానికి కారణం కూటమిప్రభుత్వం చంద్రబాబు నాయకత్వమేనన్నారు.

**ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఏపీనే టాప్..**


చెప్పిందిచెప్పినట్టుగా తల్లికి వందనం అమలుచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని, గతపాలకుల్లా తల్లుల్ని, విద్యార్థుల్ని, ముఖ్యంగా ప్రజల్ని మోసగించలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సూపర్-6 హామీల అమల్లో ముఖ్యమైన తల్లికి వందనం అమలైందని, ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ.. వచ్చేనెలలో ఉచిత బస్సుప్రయాణం అమలు కానున్నాయన్నారు. నిరుద్యోగ భృతికూడా త్వరలోనే అమలుచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అన్నాక్యాంటీన్లు.. రోడ్లు.. డ్రైనేజ్ లు... సామాజిక భవనాలు.. ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధిపనులు కూటమిప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉంటుందని, దరిదాపుల్లో మరే రాష్ట్రం ఉండదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మూడుపార్టీలు కలిసుండబట్టే రాష్ట్రానికి, తమకు మేలు జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. 15 ఏళ్లుకూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే, చివరన ఉన్నవారికి కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని, పార్టీ అధికారంలో ఉండటం..ప్రజలకు సేవచేయడమే గొప్పబలమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలని ప్రత్తిపాటి సూచించారు.

**రాష్ట్రానికి.. ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలి...:** చంద్రబాబు నాయకత్వంలో జరిగే అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే వైసీపీ దుష్ప్రచారంచే స్తోందన్న ప్రత్తిపాటి, సొంత కార్యకకర్తను కారుకింద తొక్కించినవారు ప్రజలకు మేలుచేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలని, ఆయన లేకుంటే మరలా నిద్రలేని రాత్రుళ్లు గడపాల్సి వస్తుందనే ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జగన్ మరోసారి గెలిచి ఉంటే ప్రజల ఆస్తులు..భూములు అన్నీ స్వాహా అయ్యేవని, చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయబట్టే మీ భూములు మీరుసాగుచేసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో అవినీతి మంత్రి గణపవరం, మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనంచేసి, అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. పసుమర్రు గురించి తెలియని వారికి, గ్రామస్తుల జీవనవిధానం తెలియని వారికి గతంలో ఓట్లు వేయబట్టే నియోజకవర్గప్రజలు నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. మిర్చి, బర్లీ పొగాకు కొనుగోళ్లు సహా, నియోజకవర్గంలోని పలు సమస్యలపై అసెంబ్లీలో ముందు మాట్లాడింది తానేనన్న ప్రత్తిపాటి, పలు గ్రామాల సమస్యల్ని పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తున్నానని స్పష్టంచేశారు.

**గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే...వారితో పాటు గ్రామమూ నష్టపోతుంది...:** 1999-2004 మధ్య పసుమర్రు రైతాంగం కోసం రూ.10కోట్లతో లిఫ్ట్ ఏర్పాటుచేయడం జరిగిందని, ఆనాడు పెట్టిన ఖర్చు.. ఇప్పుడు రూ.100కోట్లకు సమామని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి మేలుచేయడానికి ఎంతోకష్టపడి లిఫ్ట్ ఏర్పాటుచేస్తే, దాన్ని దుర్వినియోగం చేయడం బాధకలిగించిందన్నారు. గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే ... గ్రామంతో పాటు వారూ బాగుపడరనే వాస్తవాన్ని ఇప్పటికైనా అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం.. పార్టీ తమకు ఏమీ చేయడంలేదని అనుకోవడం సరైనపద్ధతి కాదన్న ప్రత్తిపాటి... ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, ధైర్యంగా బతికేలా వారిపనులు వారుచేసుకునేలా చేయడాన్ని మించిన సాయం ఉండదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గతంలో ఐదేళ్లు టీడీపీ అధికారంలో లేకపోతే ఎంత నష్టం జరిగిందో, అందరం ఎన్ని ఇబ్బందులు పడ్డామో ఇప్పటికైనా గ్రహించకపోతే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండబట్టే..మీరు, నేను అందరం ప్రశాంతంగా ఉన్నామని, అర్హతకలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ అమలయ్యాయన్నారు. గత పాలకులు పసుమర్రును దోచేసినంతగా నియోజకవర్గంలో మరే గ్రామాన్ని దోచుకోలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.. దోచుకోవడం తప్ప.. మరేమీ తెలియని వారిని గెలిపించారని, అటువంటి తప్పులకు చోటులేకుండా అందరం ఏకతాటిపై నిలిచి రాష్ట్రప్రగతిలో భాగస్వాములవుదామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, అబ్జర్వార్ ఉష రాణి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీను, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, గ్రామ ప్రెసిడెంట్ కోడెల శ్రీను, సుదర్శన్, కిషోర్, షేక్ జానీ, చైతన్య, చౌదరి, రాయుడు, రఫీ, మస్తాన్ వలి, నాగుర్, మహమ్మద్ రఫీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్థూపం ధ్వంసం: సీపీఎం నాయకుల ఆగ్రహం







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 03:**

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి స్థూపాన్ని ఇల్లు పడగొడుతున్నామన్న సాకుతో ధ్వంసం చేశారని సీపీఎం పట్టణ కార్యదర్శి పెరుబోయిన వెంకటేశ్వర్లు, పార్టీ శాఖ కార్యదర్శి సాతులూరి లూథర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థూపాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పేట పట్టణంలోని 12వ వార్డు, పిల్లి అంకమ్మ చౌక్ వద్ద 1950 నుండి వర్ధంతులు, క్రీడలు, సభలు జరుపుకుంటున్న సంగతి అక్కడి ప్రజలందరికీ తెలిసిన విషయమేనని వారు తెలిపారు. ఈ స్థూపం వెనుక ఉన్న ఇంటిని పట్టణానికి చెందిన పఠాన్ నబీ అనే వ్యక్తి కొనుగోలు చేశారని, గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో జేసీబీ, కొంతమంది పనివార్లతో వచ్చి తమ స్థలంలో ఉన్న పాత ఇంటిని పడగొట్టే క్రమంలో అక్కడ ఉన్న సంవత్సరాల నాటి చెట్లను కూడా పడవేశారని ఆరోపించారు. అదే క్రమంలో సుందరయ్య వర్ధంతి స్థూపాన్ని కూడా ధ్వంసం చేశారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. స్థూపాన్ని పడగొట్టే ముందు పని ప్రారంభానికి శాఖా కార్యదర్శి సాతులూరి లూథర్ ముందుగానే హెచ్చరించారని, రెండు, మూడు సార్లు వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. తమ స్థానంలో ఉన్న హద్దుల ప్రకారమే పడేస్తామని, స్థూపం జోలికి రామని వారు చెప్పారని లూథర్ వెల్లడించారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారని, ఏం జరిగిందో తెలుసుకుని వారి మీద ఆర్జీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. వారిని పిలిపించి విచారణ చేస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి స్థూపాన్ని తక్షణమే ఎవరు ధ్వంసం చేశారో, ఆ డ్రైవర్, మేస్త్రీ, యజమానితో పాటు సూర శీను అనే వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.

## పంటకు భీమా చేయండి - రక్షణ కవచం పొందండి



**పెన్ పవర్ కారంపూడి జులై 3**

కారంపూడి మండలం లోని చింతపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీ-4 చైర్మన్ పంగులూరి అంజయ్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కారంపూడి మండలం లోని ప్రతీ రైతు మీరు వేసుకున్న పంటకు తప్పనిసరిగా భీమా చేయించుకోవాలని,పంటకు భీమా చేయించుకోవడం వలన ప్రకృతి వైపరిత్యాలు జరిగినప్పుడు ఆ పంటకు ఏదైనా నష్టం జరిగితే ఆ పంటకు భీమా డబ్బులు చెల్లిస్తారు అని తెలిపారు. అలాగే రైతు నష్టపోకుండా ఉండడం జరుగుతుంది అని తెలియ చేశారు.పచ్చి రొట్ట ఎరువులు వాడి తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ సారా వంతమైన పొలాలను తయారు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే పంట వేసిన ప్రతి రైతు రాబోవు రోజుల్లో పంట నమోదు చేయించుకోవాలని భీమా నమోదు చేసుకొని ఆ భీమా కట్టిన రసీదు నీ భద్ర పరచుకోవాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోట్ల. నరసింహారావు మాట్లాడుతూ పంట భీమా ప్రీమియం చాలా తక్కువ ధరలోనే ఉంది కావున రైతులు జూలై 31 తేదీ లోపు భీమా చేయించుకోవాలని ఎకరా వరి పంట కి “80” రూపాయలు, భీమా పరిహారం రూ.40000,, మిరప పంటకి ఎకరం “360” రూపాయలు -భీమా పరిహారం 90000, పప్పు ధాన్య పంటలకు, కందికి ఎకరానికి “ 40 “ రూపాయలు- భీమా పరిహారం 20000 తెలియచేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మన మండలంలో జీలుగులు 209 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో సంప్రదించి జీలుగలు తీసుకొనవలసినదిగా తెలియచేశారు. జీలుగలను రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వున్నం. మాధవి మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ వున్నం. లక్ష్మీనారాయణ, పంటల భీమా పథకం ఏజెంట్స్ లింగయ్య, కిరణ్ కుమార్, చంద్రశేఖరరెడ్డి మరియు గ్రామ పెద్దలు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రసన్న కుమార్, రజియా, హరిబాబు నాయక్, వేంకటేశ్వర నాయక్, రమేష్ పాల్గొన్నారు.

# భూములపై కన్నేసిన బకాసురులు

## బోర్డును కూడా తొలగించిన ఆక్రమణదారుడు -పట్టించుకోని రెవెన్యూ అధికారులు








**పెన్ పవర్ కారంపూడి జూలై 3**

ప్రభుత్వ భూములపై కన్ను పడింది ఎక్కడ భూములు కనబడితే అక్కడ దర్జాగా కబ్జా చేస్తున్నారు మండల కేంద్రమైన కారంపూడి లోని వినుకొండ వెళ్లే రహదారిలో ప్రభుత్వ భూములపై కొందరు భూ బకాసురులు కన్నేశారు భూమి కనబడితే చాలు కబ్జా చేస్తున్నారు గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని ఏర్పాటుచేసిన బోర్డును కూడా తొలగించి ఆక్రమణదారులు దర్జాగా ఆక్రమణ చేస్తున్నారు. వినుకొండ రోడ్డులోని 95 సెంట్లు ఎర్ర కాలువ వాగును గత రెండు రోజులుగా చదును చేస్తూ ఆక్రమణకు గురి చేస్తున్నారు. సమీపంలోని నల్లమల్ల అడవులలో కురిసిన వర్షపు నీరు ఎర్రకాలువ ద్వారా నాగులేరులోకి కలుస్తుంది. అలాంటి వాగును కూడా భూ కబ్జాదారులు ఆక్రమణలు చేస్తుంటే పట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో కూడా కొందరు వ్యక్తులు ఈ భూమిపై రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారంటూ అప్పటి వైసిపి నేతలతో చర్చలు కూడా జరిపారు. 2004లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వాగు భూములకు పట్టాలు జారీ చేయొద్దని ప్రమాదాలు సంభవిస్తాయని ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో బుడమేరు వాగు తెగి విజయవాడ నగరం అల్లకొల్లోలం ఆయన సంఘటన అందరికీ తెలిసిందే ఇదే పరిస్థితి కొనసాగితే పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించేది అనేది అర్థం కాని పరిస్థితి.. దీనిపై భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,జులై 03**

స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంగా పనిచేయాలని శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య అధికారులకు సూచించారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ వనరులపై దృష్టి, స్వర్ణాంధ్ర విజన్ 2047 ఉద్దేశం, పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గించడమే లక్ష్యంగా విజన్-2047 అంశాలపై నిర్ధిష్టమైన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ విజన్ ప్లాన్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆర్డీఒ చంద్రశేఖర్‌నాయుడు, మున్సిపల్ కమిష నర్, చీరాల, వేటపాలెం తహశీల్దార్లు గోపికృష్ణ, అదికారులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీ ఏరియాలో పవర్ కట్

**మాచర్ల జులై 03 పెన పవర్**

పట్టణంలోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి 33/11కేవి శుద్ధ గుంతల సబ్ స్టేషన్ నుంచి వస్తున్నటువంటి 11కేవీ శుద్ధ గుంతల ఫీడర్ నందు రెక్టిఫికేషన్ పనులు నిమిత్తము శుక్రవారం దీని పరిధిలోని శుద్ధ గుంతల మరియు పిడబ్ల్యుడి కాలనీ ఏరియాలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలదు కావున విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరుచున్నాము. అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ మాచర్ల టౌన్.




## నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలో ఒదిగిపోయిన పవన్ కళ్యాణ్

### జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి

**పెన్ పవర్, గుంటూరు, జులై. 3**

దక్షిణ భారత సినీ జగత్తులో పవర్ స్టార్ గా వెలుగొందుతూనే , రాజకీయ రంగంలో సైతం ప్రజల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది సినీ , రాజకీయ సవ్యసాచిగా పవన్ కళ్యాణ్ వినుతికెక్కారని రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి నాయబ్ కమాల్, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఒకవైపు సినీ పరిశ్రమలోనూ మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలను ప్రజామోదంగా నిర్వహిస్తూ దేశ రాజకీయాల్లోనూ ఏకకాలంలో ప్రభావితం చేయగలగటం ఒక్క పవన్ కళ్యాణ్ కి మాత్రమే సాధ్యమని వారు అన్నారు. హరిహర వీరమళ్ళు సినిమా ట్రైలర్ ను గురువారం భాస్కర్ థియేటర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన సంబరాల్లో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానుల కోలాహలం అంబరాన్ని తాకింది. కేక్ కట్ చేసి , బాణాసంచా కాల్చుతూ , పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయబ్ కమాల్ , ఆళ్ళ హరి మాట్లాడుతూ అధర్మం రాజ్యమేలుతూ ప్రజల్ని పీక్కుతింటున్న నియంతృత్వ పాలన నుంచి ధర్మాన్ని రక్షిస్తూ , ప్రజల్ని కాపాడే నాయకుడే హరిహర వీరమళ్ళు అన్నారు. తన జీవితానికి దగ్గరగా ఉండే హరిహర వీరమళ్ళు పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయారని వారు అన్నారు. జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ నాయకులు బండ్రెడ్డి చందు మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో హరిహర వీరమళ్ళు సరికొత్త రికార్డులు సృష్టిస్తుందన్నారు. అభిమానుల అంచనాలను మించి సినిమా ట్రైలర్ ఉందన్నారు. భాస్కర్ థియేటర్ సిబ్బంది హరి , జనసేన నేతలు నారదాసు ప్రసాద్ , మెహబుబ్ బాషా , గిడుతూరి సత్యం, పులిగడ్డ నాగేశ్వరావు, చల్లా హరి ప్రతాప్ , త్రిపుర , ధరణి , వడ్డే సుబ్బారావు , మిరియాల వెంకట్ , బందెల నవీన్ , కోలా అంజి , మిద్దె నాగరాజు , చందనపు నాగరాజు , కొట్టు రవి నాయుడు , నండూరి స్వామి , కిరణ్ , గంగరాజు , పల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.




## రహదారి వెంబడి కొబ్బరి బోండాలు, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు -కమిషనర్ పులి శ్రీనివాసులు...





**పెన్ పవర్, గుంటూరు, జులై. 3**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లమీద వ్యర్థాలు వేసే ప్రాంతాల్లో ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు స్థానిక ప్రజలకు అవగాహన కల్గించాలని, అనంతరం కూడా రోడ్ల మీద వేస్తే అపరాధ రుసుం విధించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ సుద్దపల్లి డొంక, పాత గుంటూరు, బాలాజీ నగర్, పొన్నూరు రోడ్, కెవిపి కాలనీ మెయిన్ రోడ్, జాతీయ రహదారి వెంబడి పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనుల మెరుగుదలకు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో డంపింగ్ పాయింట్స్ ఉంటున్నాయన్నారు. డంపింగ్ పాయింట్స్ ఉండే ప్రాంతాల్లో ప్రజలు రోడ్ల మీద వ్యర్థాలు వేయకూడదని, నూరు శాతం ఇంటికి ప్రజారోగ్య కార్మికులు వచ్చి తీసుకుంటారని శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు బృందంగా వెళ్లి అవగాహన కల్గించాలన్నారు. ఆయా పాయింట్స్ దగ్గర ప్రజారోగ్య కార్మికులను కొంత కాలం కేటాయించి, ప్రజలు వ్యర్థాలను వేయకుండా అడ్డుకోవాలన్నారు. అలాగే జాతీయ రహదారి వెంబడి కూడా కొబ్బరి బోండాలు, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా వ్యవహరించే వారిపై అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అలాగే సుద్దపల్లి డొంక రోడ్ లో పేడని రోడ్ల మీద వేసేవారిని అడ్డుకోవాలన్నారు. అలాగే సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా మైక్రో ప్లాన్ ప్రకారం శానిటేషన్ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం డ్రైన్ల శుభ్రం చేయాలన్నారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై కృష్ణా జిల్లాలో ఆందోళన: జి ఒ ఎంఎస్

### ఉల్లంఘించారని ఏపీజీఈఎ ఆరోపణ





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 03:**

మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా జరిగాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీ ఈ ఎ) కృష్ణా జిల్లా శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం జారీచేసిన జి ఒ ఎంఎస్ 05 లోని నిబంధనలను బదిలీల ప్రక్రియలో ఉల్లంఘించారని ఆరోపిస్తూ, సంఘం ప్రతినిధులు గురువారం కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ బదిలీల్లో పారదర్శకత కొరవడిందని, నిబంధనలను పక్కనపెట్టి బదిలీలు చేశారని ఏపీజీఈఎ నాయకులు తమ వినతిపత్రంలో స్పష్టం చేశారు. దీనివల్ల చాలా మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు జి ఒ. ఎంఎస్ %శ్రీశీ%. 05 లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను వెంటనే పునఃసమీక్షించి, న్యాయం చేయాలని సంఘం బలంగా డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఎ కృష్ణా జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ కె. లోకేష్, సంయుక్త కార్యదర్శి జి. రామకృష్ణ, ఏపీజీఈఎ మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ పల్లా రేఖ, చట్రగడ్డ మేరీ రాజు, జి. శంకర రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించి, బాధితులకు న్యాయం చేయాలని ఏపీజిఈ ఎ విజ్ఞప్తి చేసింది.

## ప్రతి ఇంటిని సందర్శించాలి



**చీరాల, పెన్ పవర్,జులై 03**

కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆయన సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలన గురించి వివరంగా తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మన చీరాల శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మద్దులూరు మాలకొండయ్య చీరాల నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు దిశగా,అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల అవసరాలు తెలుసుకుని ప్రతి శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కూటమి ప్రభుత్వం తరఫున వినతి పత్రాలు తీసుకుని వాటిని పరిష్కరించే మార్గంగా పనిచేస్తున్నారు . వారి నేతృత్వంలో జనసేన పార్టీ పనిచేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుంది . ఈ విషయాలన్నీ ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు వివరించాల్సిన అవసరం జనసేన పార్టీకి ఉంది కనుక రానున్న కాలంలో జనసేన పార్టీ ఇంటింటికి వెళ్లి ఈ సుపరిపాలన గురించి ప్రతి వారికి వివరించాలి ఆ సందర్భంగా జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాలని జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల తోటి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగింది. రానున్న కాలంలో జనసేన పార్టీని ప్రజల వద్దకు మరింత చేరువుగా తీసుకువెళ్లాలని నిర్ణయించడం జరిగింది త్వరలో కొత్తపేటలో కూడా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండలాధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, పట్టణ నాయకులు హనుమకొండ కిషోర్, జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పాలవలస శ్రీనివాస్, లాయరు కనపర్తి రామారావు, తన్నీరు ప్రసాద్, తోట రాజ్ కుమార్, ఎరిచెర్ల అశోక్ కుమార్ గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ లక్కాకుల లక్ష్మి, వీర మహిళ ఎం వీరమ్మ, మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతివేడుకలు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**వేటపాలెం, పెన్ పవర్, జూలై 03**

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలో బలహీన వర్గ ప్రజల నివాస ప్రాంతమైనటువంటి కొణిజేటి చేనేత పూరి నందు గల మండల పరిషత్ హైస్కూల్ లో గల 80 మంది విద్యార్థులకు నోటు పుస్తకములు ,పలకలు పంపిణీ గురువారం జరిగింది . ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ చీరాల శాసనసభ్యునిగా కొనిజేటిరోశయ్య గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్గా ఆయన చేసిన సేవలు ఎన్నటికీ ప్రజలు మర్చిపోరని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరిశ్రమించిన శ్రామికుడు రోశయ్యఅని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రభుత్వ కార్యక్రమంగా ఆయన జయంతిని జరుపుకోవడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. రోశయ్య శాసన సభ్యునిగా ఉన్న సమయంలోనే పట్టభద్రుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయన ఆశీస్సులతోనే ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఆయనసేవలకు గుర్తింపుగా జయంతి కార్యక్రమాన్ని పాఠశాలలోని చిన్నారుల మధ్య జరుపుకోవటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం ఫౌండర్ మెంబర్ నాగరాజ్, సంయుక్త కార్యదర్శి నాగాంజనేయులు ,పౌండర్ మెంబర్స్ శివప్రసాద్, శరత్ బాబు, చేనేతపురి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## నాజ్ సెంటర్ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ రికార్డ్స్ సరిగా లేని వాహనములకు ఫైన్. కొత్తపేట సిఐ వీరయ్య




**పెన్ పవర్, గుంటూరు, జులై. 3.**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సి సి ఎస్ డి.ఎస్.పి ఏ.శివాజీ రాజు పర్యవేక్షణలో కొత్తపేట సిఐ ఎం .వీరయ్య కొత్తపేట ఎస్సై లు డి. రమేష్, ఎం హనుమంతరావు, పి సుబ్బారావు, పాత గుంటూరు ఎస్సై ప్రసాద్ సిబ్బంది తో కలిసి ది 03.07.2025 తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు కొత్తపేట పరిధిలోని నాజ్ సెంటర్ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రికార్డ్స్ సరిగా లేని వాహనములకు ఫైన్ వేయడం అయినది.

## కూడూరు గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం- ఎమ్మెల్యే కాగిత









**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 03:**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు పెడన ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్ పెడన మండలం కూడురు గ్రామంలో సపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సూపర్ సిక్స్ పదకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుశలపాటి. వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం. ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల రైల్వే స్టేషన్‌లో పోలీస్, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్‌పీ అధికారులతో కలిసి విస్తృత తనిఖీలు

### మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తుతో ఆడుకుంటే మాత్రం సహించేది లేదు:జిల్లా ఎస్పీ

### మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 3:**

క్షణికానందం కోసం నూరేళ్ల జీవితాన్ని పణంగా పెడుతూ, ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి, తమ భవిష్యత్తును స్వయంగా నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం మరియు ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు, రైళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో పోలీసులు, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్ మరియు జీఆర్పీ అధికారులు మరియు సిబ్బందితో కలిసి గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బాపట్ల టు చీరాల, శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి భోగిలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీసులు, ఈగిల్ టీం, రైల్వే పోలీసులు, మాదకద్రవ్యాలు గుర్తించే పోలీస్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ సెంటర్లు, బోగీలు మరియు అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్‌ను అణువణువునా ముమ్మరంగా తనిఖీ చేశారు.



# కార్యకర్తలే పార్టీకి ఉక్కు కవచాలు..!

### -పిన్నెల్లి సోదర్లులాగా పాపపు సొమ్ము పోగేయ్యలేను..!

### -నియోజకవర్గస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి..!





**మాచర్ల: జులై 03 గురువారం (పెన్ పవర్ న్యూస్)**

తెలుగుదేశం పార్టీకి పార్టీ కార్యకర్తలే ఉక్కు కవచాలు అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం పట్టణంలోని మానుకొండ కళ్యాణమండపంలో మాచర్ల నియోజకవర్గం స్థాయి టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ లెవల్ ఇంచార్జుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి శ్రేణులకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అలానే మై టిడిపి యాప్ అవగాహనను విరివిగా వాడుకోవాలని పార్టీ పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీ ప్రజలు స్వర్ణ యుగాన్ని చూస్తున్నారని, ఏడాది పాలనలో సుపరిపాలన ఫలాలను అందుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో లక్షల కోట్ల నిధులతో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రతి ఇంటికి తీసుకుపోవాల్సిన బాధ్యత పసుపు సైన్యం పైనే ఉందని ఆయన వివరించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అన్నివిధాలుగా వెన్ను దండుగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ఆయన వెల్లడించారు. కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు అన్ని విధాలుగా ఆలోచిస్తున్నామని, కొంత సమయమనం పాటించాలని ఆయన కోరారు. అలానే మై టిడిపి యాప్ ద్వారా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం అప్డేట్స్ ను నిత్యం అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు.

**పాపపు సొమ్ముతో వండిన రక్తపు కూడు నాకొద్దు..!**

పిన్నెల్లి సోదర్లులాగా పాపపు సొమ్ము పోగేసుకొనెలా అవినీతికి పాల్పడలేనని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. అన్నదమ్ములిద్దరూ దౌర్జన్యాలు, దోపిడి, కబ్జాలతో వేల కోట్లు పోగేసుకున్నారని, అటువంటి అవినీతికి నేను పాల్పడలేనని నిర్మొహమాటంగా తేల్చి చెప్పారు. కార్యకర్తలు, నాయకులు ఏమనుకున్నా పరవాలేదు కానీ.., అక్రమ సంపాదనకు నేను విరుద్ధమని చెప్పారు. పచ్చని పల్లెల్లో పిన్నెల్లి సోదరులు ఎన్ని క్షుద్ర రాజకీయాలు చేసినా.., ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి క్లస్టర్, యూనిట్, బూత్ లెవెల్ ఇంచార్జులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నిర్ణయానికి వ్యథిరేకంగా ఇండోసోల్ సోలార్

**దర్శి జూలై 3 పెన్ పవర్ :**



కైపు వెంకటకృష్ణా రెడ్డి రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.సోలార్ ప్లాంట్ కి వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కరేడు గ్రామ రైతులు చేస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దనే రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు..అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు.

# ప్రతి ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమం ..!

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**వెల్దుర్తి: జులై 03 (పెన్ పవర్)**

కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, దోపిడి, దౌర్జన్యాలను, జరిగిన ఆర్థిక ధ్వంసం వంటి వాటిని అధిగమించి, సీఎం చంద్రబాబు ఏ విధంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారో చెప్పుకొచ్చారు.

**గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు గుర్తించండి..!**

వెల్దుర్తి మండల కేంద్రంలో జరగవల్సిన అభివృద్ధి పనులను గుర్తించి నివేదిక తయారు చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. రోడ్లు, తాగునీరు, ప్రభుత్వ భవనాలు వంటి నూతన నిర్మాణాలపై ఆరా తీశారు. అలానే ప్రజలకు అందుతున్న సంక్షేమం గురించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, పక్కా ఇల్లు వంటివి అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలు సమస్యలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గడప తొక్కకూడదని, ప్రభుత్వ కార్యాలయాల్లోనే అవి పరిష్కారం కావాలని సూచించారు.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే అసంతృప్తి..!**

వెల్దుర్తి మండల విద్యుత్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే జూలకంటి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెల్దుర్తి గ్రామంలో కుమ్మరివీధిలో పర్యటిస్తున్న ఆయనకు విద్యుత్ అధికారులపై స్థానికులు ఫిర్యాదు చేశారు. విద్యుత్ తీగలు కింది సాగి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని.., సమస్యపై అధికారులకు చెప్పినా.., పట్టించుకోవడం లేదని వాపోయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ ఏఈ డ్యానియేల్ సూరజ్ కు నేరుగా ఫోన్ చేసి.., సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా వినతులపై జవాబుదారీతనంతో వ్యవహరించి, సమస్యను పరిష్కరించకుంటే ఎలా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలానే కేపీగూడెంలో కూడా ఇదే సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వర్షకాలంలో ఎటువంటి ప్రాణ నష్టం జరకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.